



దేవాలయాల అభివృద్ధికి కృషి

- ప్రజల కోసం 18 గంటలు పని చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం
- దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ
- ఉమామహేశ్వరంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం



ఉమామహేశ్వర దేవాలయ పాలక మండలితో కలిసి అభివాదం చేస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, అక్టోబరు, 7: నల్లమల ప్రాంతంలోని దేవాలయాలు, టూరిజం ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఆమె నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం ఉమామహేశ్వర క్షేత్ర పాలక మండలి ప్రమాణస్వీకార మహోత్సవానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కుచకుళ్ల దామోదర్ రెడ్డి, క్రీడా సాధికారక సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డిలతో కలిసి ఆలయ పాలక కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కమిటీ అధ్యక్షుడిగా బీరం మాధవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని మంత్రి ఆధ్వర్యంలో సన్మానించారు. అంతకు ముందు మంత్రి ఉమామహేశ్వర ఆలయంలో ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ ఈవో శ్రీనివాస రావు, పూజారి వీరయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి, రేవంత్‌రెడ్డిని సీఎం సీటులో కూర్చోబెట్టారన్నారు. ఆయన ప్రజల కోసం 18 గంటలు పని చేస్తున్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి, విద్య, వైద్యం, ఆరు గ్యారెంటీల అమలు కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బోడి గుండులా తయారు చేసిందన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదని, రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయలేదని, పైగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని చెప్పారు. ఏడాది కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వంపై తగుదునమ్మా అని రోడ్లపైకి వస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ.1,500 కోట్లు ఉన్నాయని ఆరోపించారు రాష్ట్రంలో మంచిగా ఉన్న ప్రజల మధ్య కేటీఆర్ ఎందుకు చిచ్చు పెడుతున్నారని ప్రశ్నించారు. నల్లమల, టూరిజం అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. అంతకు ముందు పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో పూజలు నిర్వహించి, పద్మశాలి మహిళా సంఘం సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందించారు.

తెలంగాణ ఊటీగా నల్లమల: ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమలలో 16 టూరిజం స్పాట్‌లు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తే తెలంగాణ ఊటీగా ఈ ప్రాంతం మారుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆలయాలు, పర్యాటక ప్రాంతాలకు నిధులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అనురాధ, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, నాయకులు రాజేందర్, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హాల రాజు పాల్గొన్నారు.



స్కందమాతగా దర్శనం

అలంపూరు/అచ్చంపేట అర్బన్, అక్టోబరు 7: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అలంపూర్‌లో జోగుళాంబ, ఉమామహేశ్వర క్షేత్రంలో భ్రమరాంబ ఐదో రోజు సోమవారం స్కందమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలంపూర్‌లో అంతకుముందు అమ్మవారికి దర్బారు సేవ, కొలువు, సువాసిని, కుమారి పూజలను చేశారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో పురేందర్ కుమార్, జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కమలాపురం కవిత కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే మార్పు

- ఈ నెల చివరలో నియోజకవర్గానికి 4 వేల ఇళ్లు
- ధరణి స్థానంలో 2024 ఆర్‌వోఆర్ చట్టాన్ని తెస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



కల్వకుర్తిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, అక్టోబరు 7: ఇందిరమ్మ రాజ్యంలోనే రాష్ట్రంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అప్పుల్లో ఉన్నా, పేదల కోసం ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామన్నారు. సోమవారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అమృత్-2 మంచినీటి పథకం, రూ.10 కోట్లతో చేపట్టే సీసీ రోడ్డు, డ్రైనేజీలు, రూ.కోటీ ఏడు లక్షలతో చేపట్టనున్న 24 కుల, యువజన సంఘాలకు ప్రహరీలు, కస్తూర్బా విద్యాలయం ఇంటర్ అదనపు గదుల నిర్మాణాలకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 4,000 ఇందిరమ్మ ఇళ్లను ఈ నెలాఖరులోపు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో బలమైన 2024 ఆర్‌వోఆర్ చట్టాన్ని తేనున్నట్లు చెప్పారు. ప్రతీ కుటుంబానికి డిజిటల్ గుర్తింపు కార్డును ఇస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందేలా అది ఉంటుందని చెప్పారు. రైతు రుణమాఫీకి అవసరమైన రూ.31 కోట్లతోపాటు అదనంగా మరో రూ.500 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు 61 వేల ఉద్యోగాలు ఇచ్చామని, భవిష్యత్తులో పలు రకాల నోటిఫికేషన్లు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి విశాలమైన వాతావరణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కోరిక మేరకు కల్వకుర్తికి ఆర్డీవో కార్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కశిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధికి పాటుపడే వ్యక్తి అని, ఆయన్ను ఎన్నుకోవడం ప్రజల అదృష్టమన్నారు.

అభివృద్ధిలో ముందుంచుతాం: కశిరెడ్డి

ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని, కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతామని చెప్పారు. పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, ఆర్డీవో ఎస్.రాజేష్‌కుమార్, తహసీల్దార్ ఇబ్రహీం, కమిషనర్ మహమ్మద్ షేక్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, షానవాజ్‌ఖాన్, బొమ్ము ఆంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం

వెల్దండ: రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలలో రూ.కోటితో నిర్మించే అదనపు గదులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాపరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. గ్రామ సమీపంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్ వ్యవసాయ పొలంలో మంత్రి ఈత చెట్లను నాటారు.

ఎల్‌టీఎఫ్, బఫర్ జోన్లలో.. వెంచర్లు

- జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూముల కబ్జా
- సంగాల చెరువును ఆక్రమించి నిర్మాణాలు
- జములమ్మ రిజర్వాయర్‌లో మినీ ఫంక్షన్ హాల్స్
- ఆ భూముల విలువ రూ.50 కోట్లపైనే..
- హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు



జములమ్మ రిజర్వాయర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన ఫంక్షన్ హాల్స్

గద్వాల, అక్టోబరు 7: గద్వాల జిల్లా కేంద్రంలో రియల్ భూమ్‌తో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతిలోకి వెళ్లాయి. ఆ భూముల విలువ దాదాపు రూ.50 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అందులో కొన్ని ప్రభుత్వ భూములు ఉండగా, కొన్ని పది శాతం భూములు, చెరువులు, రిజర్వాయర్లలోని ఎఫ్‌టీఎల్ భూములు ఉన్నాయి. ఇవన్నీ కబ్జా అయ్యాయని అధికారులకు తెలిసినా ఫిర్యాదులు లేవనే సాకుతో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

జములమ్మ రిజర్వాయర్‌లో..

గద్వాలకు కూతవేటు దూరంలో అంతర్రాష్ట్ర రహదారికి అనుకొని జములమ్మ రిజర్వాయర్ ఉంది. దాదాపు ఆరు నెలలపాటు జములమ్మ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. మూడు రాష్ట్రాల భక్తులు హాజరు అవుతారు. పెద్ద ఎత్తున వ్యాపారాలు జరుగుతాయి. దాంతో ఇక్కడ ఒక్కో ప్లాటు రూ.రెండు కోట్లకు పైగానే పలుకుతోంది. రియల్టర్లు రిజర్వాయర్ ఎఫ్‌టీఎల్‌లోకి చొచ్చుకొచ్చి, ప్లాట్లు చేసి విక్రయించారు. ఇంకో చోట ఎఫ్‌టీఎల్‌లో, మరొకరు బఫర్ జోన్‌లో మినీ ఫంక్షన్ హాల్స్ నిర్మించారు. వేల ఎకరాలకు సాగునీటితో పాటు గద్వాలలో సగం పట్టణానికి మంచినీటిని అందించే పథకం ఈ రిజర్వాయర్‌పైనే ఉంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రిజర్వాయర్‌ను ఇరిగేషన్ అధికారులు కాపాడటంలో విఫలం అవుతున్నారు. ఇక్కడి భూములను కాపాడటానికి హైదరాబాద్ హైడ్రా తరహాలో ఒక వేదికను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సంగాలను చెరపట్టిన మాఫియా

పట్టణానికి పడమర దిశగా రాయిచూర్ రోడ్డుకు ఆనుకొని సంగాల చెరువు ఉంది. ఇది నోటిఫైడ్ చెరువు. ఒకప్పుడు గద్వాల పట్టణానికి మంచి నీటిని అందించింది. ప్రస్తుతం సాగునీటిని అందిస్తోంది. పట్టాలు ఉన్నాయనే నెపంతో చెరువు లోపలికి చొచ్చుకొచ్చారు. వేల సంఖ్యలో ట్రిప్పుల మట్టిని తరలించి, భూమి ఎత్తు పెంచారు. బఫర్ జోన్‌దాటి, వెంచర్లు వేశారు. దీనిపై ఎన్నో కథనాలు, ఫిర్యాదులు వచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదు. దానికి ఆనుకొని సంగాల పార్కును అభివృద్ధి చేశారు. అప్పుడే బఫర్ జోన్ చుట్టూ వాక్‌వే నిర్మిస్తామని చెప్పినప్పటికీ నిర్మించలేదు. ప్రస్తుతం ఆ భూమి అంతా కబ్జాదారుల చేతిలో ఉంది. అదేవిధంగా గద్వాలకు కూత వేటు దూరంలో ఉత్తర దిశలో ఉన్న చెనుగోనిపల్లి చెరువును గ్రామస్థులు ఆక్రమించారు. ఏకంగా దాదాపు 40 ఇళ్లను నిర్మించారు. వీటికి పంచాయతీ అధికారులు అనుమతి ఇవ్వడంతో పన్నులు చెల్లిస్తున్నారు. ఇలాంటి కబ్జాలపై హైడ్రా వంటి వ్యవస్థను ఏర్పాటు చేసి, రక్షణ కల్పించాలని అంటున్నారు.

పది శాతం స్థలాల్లో పాగా

గద్వాలలో వెంచర్లు మునిసిపాలిటీకి కేటాయించిన పది శాతం స్థలాల్లో చాలా మంది భవంతులు నిర్మించారు. వీటికి మునిసిపల్ అధికారులు పర్మిషన్ లేకున్నా పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మించారు. మరికొన్ని చోట్ల కుల సంఘాల కమ్యూనిటీ హాల్స్ నిర్మించారు. నాలాలు, కందకాలను కబ్జాచేశారు. దాంతో వర్షం నీళ్లు బయటకు వెళ్లే పరిస్థితి లేక కొన్ని కాలనీల్లోకి వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలు, భూములను కాపాడాలని గద్వాలలో ఇటీవలే ప్రజా ఆస్తుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. వీళ్లు పదిశాతం స్థలాలు, నాలాలు, ప్రభుత్వ భూముల కబ్జాలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించకపోతే న్యాయ స్థానాల ద్వారా పరిరక్షించుకోవాలని వారు నిర్ణయం తీసుకున్నారు. కబ్జాదారులకు ప్రజా ప్రతినిధుల అండదండలు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



సంగాల చెరువులోకి చొచ్చుకొచ్చి వేసిన వెంచర్

లక్ష్యం 4 లక్షల మెట్రిక్ టన్నులు

- వానాకాలం ధాన్యం సేకరణకు కార్యాచరణ
- 350 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారుల కసరత్తు
- ఈనెల చివరి నుంచి మొదలుకానున్న వరికోతలు
- వచ్చే నెల రెండో వారంలో కేంద్రాలు ప్రారంభించే అవకాశం



వనపర్తి మండలం తూర్పు తండా సమీపంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం (ఫైల్)

వనపర్తి అర్బన్, అక్టోబరు 7: వనపర్తి జిల్లాలో వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలుకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. మరో 20 నుంచి 25 రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతుల నుంచి ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నది.

అందుబాటులో 25 లక్షల గన్నీ బ్యాగులు

మరో మూడు, నాలుగు వారాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు కోటి గన్ని బ్యాగులు అవసరం ఉండగా, ప్రస్తుతం 25 లక్షలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అధికారులు ప్రారంభానికి ముందే గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల వద్ద పలు సమస్యలను ఎదుర్కొన్నామని, ఈ సారి పకడ్బందీగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

గత ఏడాది కంటే ఈ సారి దిగుబడి ఎక్కువగా వస్తుందని అంచనా ఉంది. సన్న రకం వడ్లకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో లావు, సన్న వడ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గతంలో 240 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయగా, ఈ సారి అదనంగా 110 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. అంటే మొత్తం 350 కొనుగోలు కేంద్రాలు కానున్నాయని సమాచారం.

1,474 ఎకరాల్లో పంట నష్టం


ఈ ఏడాది వానకాలంలో జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలా 27 వేల ఎకరాల్లో వరి సాగవుతుందని లక్ష్యంగా వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. ప్రారంభంలో వర్షాలు లేక చాలా మంది రైతులు ఆలస్యంగా వరి నాటారు. దాంతో సాగు అంతంత మాత్రంగానే ఉంటుందనుకుంటున్న నేపథ్యంలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో భారీ వర్షాలు కురవడంతో సాగు పెరిగింది. జిల్లా వ్యాప్తంగా 2,4,571 ఎకరాల్లో నాటేశారు. భారీ వర్షాలకు 1,474 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. సాగు ఆలస్యమైనా నేపథ్యంలో నవంబరు రెండో వారం నుంచి జనవరి వరకు ధాన్యం కొనుగోలు సేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు. సన్నరకం వడ్లకు ప్రత్యేకంగా కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయనుండగా, ఎక్కడెక్కడ కేంద్రాలు ఏర్పాటు చేస్తారో స్పష్టత లేదు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి

మదనాపురం, అక్టోబరు 7: ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన వనపర్తి మండలం నెల్విడిలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. మండలంలోని రాజపేట గ్రామానికి చెందిన జానకమ్మ, సతీష్ దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లారు. దసరా పండుగ సెలవులు ఉండటంతో వారి కుమారుడు తరుణ్(12) మేనమామతో కలిసి అమ్మమ్మ ఊరైన మండలంలోని నెల్విడి గ్రామానికి వచ్చాడు. సోమవారం ఉదయం నలుగురు స్నేహితులతో కలిసి గ్రామం పక్కనే ఉన్న ఊకచెట్టు వాగులోకి ఈతకు వెళ్లాడు. ముందుగా తరుణ్ వాగులోకి వెళ్లాడు. ఈత రాకపోవడంతో గుంతలో పడిపోయాడు. స్నేహితులు ఊళ్లోకొచ్చి తెలిపారు. వాగు వద్దకు వచ్చి బాలుడిని బయటికి తీయగా, అప్పటికే మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

కాన్పు చేస్తుండగా శిశువు మృతి

- డాక్టర్ నిర్లక్ష్యమే కారణమన్న బంధువులు



పోలీసులతో మాట్లాడుతున్న బాధితురాలి బంధువులు

గద్వాల క్రైం, అక్టోబరు 7: కాన్పు చేస్తుండగా శిశువు మృతి చెందడంతో డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని బంధువులు ఆరోపించిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు, డాక్టర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్దకల్ మండలం ఎల్కూరుకు చెందిన గర్భిణి నాగరాణి ప్రతీ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకునేది. తొమ్మిది నెలలు పూర్తవడంతో ఆదివారం నొప్పులు వచ్చాయి. అయితే వారు ఆదివారం ఆస్పత్రికి వెళ్లలేదు. సోమవారం నొప్పులు ఎక్కువగా రావడంతో కాన్పుకోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి ఉదయం 11 గంటలకు వెళ్లారు. అన్ని చెకప్‌లు చేసిన డాక్టర్ బిందుమాధవి సాధారణ కాన్పు చేస్తానని చెప్పారు. 11:30 అన్ని పరీక్షలు చేసి, కాన్పుకోసం సిద్ధం చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు తలబయటకు వచ్చిందని, ఇక 10 నిముషాల్లో కాన్పు అవుతుందని, చిన్నపిల్లల డాక్టర్‌ను కూడా పిలిపించారు. అయితే కాన్పు సమయంలో తల్లి నొప్పులు తీయకపోవడంతో శిశువు సగమే బయటికి వచ్చి, అలాగే ఉండిపోయింది. శిశువు సగమే బయట ఉండటంతో సిజేరియన్ కూడా చేయడానికి వీలు కాక శిశువు మృతి చెందింది. తల్లికి ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. తల్లి నొప్పులు తీయకపోవడంతో శిశువు మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. తమ తప్పేమీ లేదని, ఆమె తమ రెగ్యులర్ పేషెంట్ కూడా కాదని చెప్పారు. అత్యవసర సమయంలో వచ్చిందని, అయినప్పటికీ నార్మల్ డెలివరీ చేసేందుకు ప్రయత్నించానని తెలిపారు. శిశువు మృతికి డాక్టరే కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ నాగేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐలు కళ్యాణ్‌కుమార్, శ్రీకాంత్ పర్యవేక్షించారు.

పత్తి లోడు వాహనం బోల్తా పడి.. ఇద్దరు కూలీలు మృతి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో ఘటన



కర్నూలు జిల్లా ఆర్.కొంతపాడు గ్రామ సమీపంలోని వరి పొలంలో బోల్తాపడిన పత్తి వాహనం

వడ్డేపల్లి, అక్టోబరు 7 : పత్తిని లోడు చేసుకొని తిరిగి వస్తున్న బొలెరో వాహనం సోమవారం కర్నూలు జిల్లా ఆర్.కొంతపాడు గ్రామ సమీపంలోని వరిపొలం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తిమ్మాజిపల్లెకు చెందిన ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. తిమ్మాజిపల్లె గ్రామస్థుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పది మంది కూలీలు పత్తిలోడును వేసుకొని తిరుగు ప్రయాణంలో కర్నూలు జిల్లా ఆర్.కొంతపాడు గ్రామ సమీపం వరి పొలం వద్దకు చేరుకోగా బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తాపడటంతో తిమ్మాజిపల్లె గ్రామానికి చెందిన తరికి జ్ఞానవంతుడు(26), కురువ డోలు జమ్మన్న(43)లు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి కూలీలు గాయపడ్డారు. కాగా, మృతుడు తరికి జ్ఞానవంతుడుకి మూడేళ్ల క్రితమే వివాహమైంది. మరో మృతుడు కురువ డోలు జమ్మన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



జ్ఞానవంతుడు, జమ్మన్న (ఫైల్)

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40,3.30,4.10,7.05,7.25,7.45,10.40,11.00,11.20 4DX: 9.50,7.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45,7.10,7.25,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10,4.55,7.10,7.35,10.45,11.10
PVR ఉకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00,7.25,11.00 4DX: 9.40,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00
సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15,4.50,7.35,7.55,11.00,11.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.45,12.30,3.45,7.10,7.25,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
మాహిర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సస్పెన్స్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజా - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య క.మం. - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కేసముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వసయాంబ - మక్తపాడ్

నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహేనంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జైన్నూరం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఉకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సంపూర్ణ 70 - వనస్థలిపురం
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీసాయిపూజా 70 - సూరారం
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లిఖార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఉకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
వినోద 70 ఎంఎం - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
PVR వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - సూర్యాపేట
శ్రీదేవి 70 - హన్మకొండ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
PVR సినిమాస్ - ఆర్మూరు
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఉకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
దుర్గ 70 - జగిత్యాల
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ 70 - ఆర్మూర్
ప్రియా 70 - కామారెడ్డి
తిరుమల - మహబూబ్‌నగర్
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
వెంకటరమణ - జడ్చర్ల
భువనేశ్వరి 70 - ఐజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
తిరుమల - సూర్యాపేట
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

PVR ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
సివిఎస్ 70 - నల్గొండ
GHR కాంప్లెక్స్ - కోదాడ
PVR సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
సాయికృష్ణ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట్
దుర్గ క.మం - జగిత్యాల
సాయికృష్ణ - మెట్‌పల్లి
ముకుంద్ - మహబూబాబాద్
మహేశ్వరి కాంప్లెక్స్ - నారాయణపేట్
నేషనల్ థియేటర్ - కల్వకుర్తి
శ్రీదేవి 70 - కొత్తకోట
శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్
భువనేశ్వరి 70 - ఐజా
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి

BGM STUDIO RELEASE

పట్టా ఇచ్చారు.. జాబితాలో పేరు లేదన్నారు..

- అయోమయంలో చిన్నోనిపల్లి నిర్వాసితుడు
- న్యాయం చేయాలంటూ తహసీల్దార్‌కు వినతి


అధికారులు అందజేసిన పట్టాను చూపిస్తున్న నర్సింహులు

గట్టు, అక్టోబరు 7 : జోగుళాంబ గద్వాల జిల్లా చిన్నోనిపల్లి పునరావాస కేంద్రంలో తనకు అధికారులు పట్టా ఇచ్చారని.. ఇప్పుడేమో పట్టా నెంబర్ కార్యాలయ జాబితాలో లేదంటున్నారని నిర్వాసితుడు నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. షిఫ్టింగ్ చార్జీల కోసం దరఖాస్తును తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వడానికి సోమవారం పట్టాతో పాటు అన్ని ధ్రువపత్రాలు తీసుకుని వెళ్లగా ఈ విషయం అధికారులు తెలిపారని నిర్వాసిత రైతు పేర్కొన్నాడు. తనకు ప్లాటు చూయించక పోవడంతో తాను పిల్లా పాపలతో ప్లాస్టిక్ గుడారం వేసుకుని నివసిస్తున్నానన్నారు. తనకు నేటి వరకు షిఫ్టింగ్ చార్జీలు అందలేదన్నారు. తనకు కేటాయించిన ప్లాటును చూయించాలని నర్సింహులు అధికారులను కోరాడు. తన పరిస్థితిని తహసీల్దార్ సరితారాణికి వివరించి వినతి పత్రం అందచేశారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. నిర్వాసితుడికి న్యాయం చేస్తానని తహసీల్దార్ తెలిపారు.

రుణమాఫీ కానివారి వివరాలు సేకరించండి

- నియోజకవర్గంలో 26,662 మంది రైతులకు రూ.207 కోట్ల రుణమాఫీ
- వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమీక్ష


వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, అక్టోబరు 7 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతుల వివరాలపై పది రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయశాఖ అధికారులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆదేశించారు. నియోజకవర్గంలో 26,662 మంది రైతులకు రూ.207 కోట్ల రుణమాఫీ అయ్యిందని, రుణమాఫీ కాని రైతుల మ్యాపింగ్, ఆధార్ మిస్సింగ్ అయిన వివరాలను సేకరించాలని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం సమీక్ష నిర్వహించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఫ్యామిలీ మ్యాపింగ్, ఆధార్‌కార్డులలో తప్పులు ఉన్న కారణంగా అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ కాలేదన్న ఫిర్యాదులు వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతులు దాదాపు ఐదు వేల కుటుంబాలు ఉంటాయని, వీరిలో మూడు వేల కుటుంబాలకు మాత్రమే మ్యాపింగ్ చేయడం జరిగిందని, ఇంకా దాదాపు రెండువేల కుటుంబాలకు మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు. యాప్‌లో లోపాల కారణంగా మరికొంత ఆలస్యం అయ్యిందని వ్యవసాయశాఖ అధికారుల తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. రూ.2లక్షలకు పైగా రుణాలు ఉన్న వారు రుణమాఫీ అవుతుందో లేదో అన్న అనుమానం ఉందని, ఆ అనుమానాలకు తావు లేదన్నారు. ఉదండాపూర్, వల్లూరు రైతుల భూములను ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి సేకరించిందని, పాసు పుస్తకాలు ఆయా గ్రామాల రైతుల వద్ద లేనందున అప్పటికే రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఇలాంటి సమస్యలు ఉన్న ప్రతి రైతు వివరాలను సేకరించాలని, ఈ నెల 8వ తేదీ నుంచి పది రోజుల పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. సమీక్షలో ఏడీఏ ఆంజనేయులు, అధికారులు గోపీనాథ్, సుజాత, ప్రదీప్, కృష్ణకిశోర్, సిద్దార్థ, మంజుల ఉన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

పట్టణంలోని ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ పాలాదిసారిక, కౌన్సిలర్ చైతన్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలుడి మృతి


అభిరామ్ (ఫైల్)

లింగాల, అక్టోబరు 7 : విద్యుదాఘాతంతో బాలుడు మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. లింగాలకు చెందిన అశోక్, శిరీష దంపతుల కుమారుడు అభిరామ్ (11 నెలలు) ఇంట్లో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు బెడ్‌లైట్ వైరు బయట ఉండడంతో.. దాన్ని ముట్టుకుని షాక్‌కు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.

దంపతులపై దాడి: కేసు నమోదు

నవాబ్‌పేట, అక్టోబరు 7 : చిన్నపాటి కిరాణం నడుపుతూ జీవనం సాగిస్తున్న దివ్యాంగుడు, ఆయన భార్యపై తాగిన మైకంలో యువకులు దాడిచేసిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కారుకొండలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ విక్రం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కారుకొండ చెందిన కొండగళ్ల కేశయ్య దివ్యాంగుడు కావడంతో ఆయన భార్య లక్ష్మమ్మతో కలిసి గ్రామంలో చిన్నపాటి కిరాణం షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఆదివారం రాత్రి దంపతులు షాపు మూసి ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, మద్యం మత్తులో గ్రామానికి చెందిన బ్యాగరి శేఖర్, రాజు గొడవకు దిగారు. కిరాణం డబ్బాపై దాడిచేసి తెల్లవార్లు తెరిచి ఉంచాలని, లేదంటే డబ్బాను దహనం చేస్తామని హెచ్చరించారు. దీంతో దంపతులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రతిభను వెలికి తీసేందుకే పోలీస్ స్పోర్ట్స్ మీట్

- పదో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య



ప్రతిభ చాటిన వారిని అభినందిస్తున్న కమాండెంట్ సాంబయ్య

ఎర్రవల్లి, అక్టోబరు 7: ప్రతిభను వెలికి తీసేందుకే పోలీస్ స్పోర్ట్స్ మీట్ నిర్వహి స్తున్నట్లు పదో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య తెలిపారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదో పోలీస్ బెటాలియన్‌లో శిక్షణలో ఉన్న అభ్యర్థులకు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ హాజరై తిలకించారు. అభ్యర్థులు శిక్షణలో నేర్చుకున్న మెళ కువలతో గ్రౌండ్‌లో అబ్బురపరిచారు. కమాండెంట్ మాట్లడుతూ.. శిక్షణలో ఉన్న అభ్యర్థులు బెటాలియన్ ప్రతిష్టను పెంచాలన్నారు. యువకులు ప్రజా సేవలో ముందుకు పోవాలన్నారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడి పోలీస్ వ్యవస్థ, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సుబ్రమణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు రాజారావు, వెంకటేశ్వర్లు, గోపాల్, రాజు తదితరులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు భార్యాభర్తలకు గాయాలు

రాజాపూర్, అక్టోబరు 7 : మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడలోని స్థానిక జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలైన ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖానాపూర్ చెందిన పూజారి రాములు, భార్య లక్ష్మమ్మ బైక్‌పై బాలానగర్ నుంచి వస్తుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. భార్యాభర్తలకు గాయాలు కావడంతో అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్‌కు తర లించారు. లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భారత్‌మాల రోడ్డుపై టిప్పర్ బోల్తా

అయిజ, అక్టోబరు 7 : భారత్ మాల రహదారి పనులకు ఉపయోగిస్తున్న టిప్పర్ అదుపు తప్పి బోల్తా పడింది. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని బింగిదొడ్డి, జడిదొడ్డి, వెంకటాపూర్ మీదుగా భారత్‌మాల రహదారి పనులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం కంకర లోడుతో ఉన్న టిప్పర్ అదుపు తప్పి రహదారి పక్కనే బోల్తా పడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

ఇసుక నిల్వలు సీజ్

దేవరకద్ర, అక్టోబరు 7 : అనుమతి లేకుండా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. గోపన్‌పల్లి నుంచి గుర్తు తెలియని వారు అక్రమంగా ఇసుకను తరలించి స్టేజి వద్ద నిల్వ చేశారు. దీంతో గ్రామస్థులు గమనించి అధికారులకు సమాచారం ఇవ్వడంతో, ఇసుకను పరిశీలించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

నందనవనంలో ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను ఢీకొట్టిన లారీ.. ఇద్దరి దుర్మరణం


శ్రావణ్‌కుమార్ (ఫైల్)

సరూర్‌నగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నందనవనం సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన షేక్ మదీనాబాషా(42) మీర్‌పేటలోని టీకేఆర్ కళాశాల సమీపంలోగల ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ ఉప్పల్ పీర్జాదిగూడలో గల టీజీఎస్‌ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై పీర్జాదిగూడలో వర్క్‌షాప్‌నకు బయలుదేరాడు. మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలం, దర్పల్లికి చెందిన అన్నోజు శ్రావణ్‌కుమార్ (40) మీర్‌పేట్ నందనవనం సమీపంలో బస్తీలో నివసిస్తూ టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు డ్యూటీకి వచ్చిన శ్రావణ్‌కుమార్.. సోమవారం ఉదయం డ్యూటీ దిగి ఇంటికి బయలుదేరాడు. అదేసమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన బాషాను లిఫ్ట్ అడిగాడు. శ్రావణ్‌కుమార్‌ను ఎక్కించుకొని టీకేఆర్ కమాన్‌వైపు బయలుదేరారు. కర్మన్‌ఘాట్ శ్మశానవాటిక (హస్తినాపురం జడ్పీ రోడ్డు చౌరస్తా) వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. వారి పైనుంచి లారీ వెళ్లడంతో శరీరాలు నుజ్జునుజ్జవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రూ. 6.35 లక్షల నగదు స్వాధీనం, 15 మంది అరెస్ట్

గద్వాల క్రైం/పెబ్బేరు రూరల్, అక్టోబరు 7: జోగుళాంబ గద్వాల జిల్లా సరిహద్దులో బీచుపల్లి కృష్ణానది అవతలివైపు రంగాపూర్ శివారులోని ఓ గోదాంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో స్పెషల్ బ్రాంచ్ సీఐ ఆధ్వర్యంలో ఇటిక్యాల ఎస్‌ఐ వెంకటేష్, సిబ్బంది, వనపర్తి పోలీసులు సంయుక్తంగా పేకాట దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 15 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి రూ.6,35,600 నగదు, నాలుగు కార్లు, మూడు బైక్‌లు, 15 మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

ప్రమాదవశాత్తు కింద పడి యువకుడి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం, అక్టోబరు 7: ప్రమాదవశాత్తు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఓ కంపెనీలో మృతి చెందినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ సోమవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం... పాలమూరు-రంగారెడ్డి నిర్మాణ పనుల కోసం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి కార్మికుడు చిన్ కవాసి(20) ప్రాజెక్టులో కూలీ పని చేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి నిద్ర నుంచి లేచి కింద పడడంతో శబ్దానికి తోటి కార్మికులు లేచి చూశారు. చిన్ కవాసికి గాయాలు కావడంతో చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని సోదరుడు సునీల్‌కుమార్ కవాసి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

హన్వాడలో కృత్రిమ ఇసుక..



హన్వాడ, అక్టోబరు 7 : మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని చిన్నదర్పల్లి సమీపంలో పూజారితండా వద్ద నిల్వ చేసిన ఫిల్టర్ ఇసుకను స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పచెప్పినట్లు ఎస్‌ఐ వెంకటేష్ తెలిపారు. సోమవారం వచ్చిన సమాచారం మేరకు చిన్నదర్పల్లికి చెందిన నందిపేట సత్యయ్యకు చెందిన దాదాపు నాలుగు ట్రాక్టర్ల ఫిల్టర్ ఇసుకను రెవెన్యూ, పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఫిల్టర్ ఇసుకను తయారు చేసిన సత్యయ్యకు రూ.15వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిడ్జిల్, అక్టోబరు 7: మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వాడియాల శివారులోని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివనాగేశ్వరనాయుడు సోమవారం తెలిపారు. వాడియాల శివారులోని దుందుబీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం రావడంతో బ్లూకోర్టు సిబ్బంది పరిసర ప్రాంతానికి వెళ్లగా ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు.

సీసీకుంటలో మరో ట్రాక్టర్..

చిన్నచింతకుంట, అక్టోబరు 7: మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలం ముచ్చింతల శివారులోని ఊకచెట్టు వాగు నుంచి సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నచింతకుంట మండలం నెల్లికొండి చెందిన జి.గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం


మేఘస్వామి(ఫైల్)

బిజినేపల్లి, అక్టోబరు 7 : నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలం సల్కర్‌పేట సమీపాన గల కేఎల్‌ఐ కాలువలో ఆదివారం చేపల వేటకు వెళ్లి గల్లంతైన యువకుడు మేఘస్వామి (22) మృతదేహం సోమవారం లభించినట్లు ఎస్‌ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. నీటిలో గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం ఆదివారం రాత్రి వరకు వెతికినా లభించకపోవడంతో సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ అగ్నిమాపక సిబ్బంది గాలించి బయటకు తీశారు. తల్లిదండ్రులు గోవిందమ్మ, శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

దుందుభీనదిలో పడి వ్యక్తి మృతి

తాడూరు, అక్టోబరు 7 : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఎట్టిధార్‌పల్లికి చెందిన రాజు (45) ఆదివారం గ్రామ సమీపంలోని తోటపల్లికి వెళ్లాడు. సోమవారం మధ్యాహ్నం తాడూరు మండలం ఎట్టిధార్‌పల్లి సమీపంలోని దుందుబీలో నదిలో మృతి చెందాడు. గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ కనకయ్య తెలిపారు.

డ్రగ్స్ మత్తులో యువకుడిపై దాడి

- బంగారు గొలుసు లాక్కొని పరార్

గద్వాల క్రైం, అక్టోబరు 7 : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డ్రగ్స్ మత్తులో పడి యువత రోజురోజుకూ చెలరేగిపోతున్నారు. మత్తులో ఏమి చేస్తున్నారో తెలియక ఎదురొచ్చిన వారిపై విచక్షణ రహితంగా దాడులు చేస్తున్న ఘటన జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. గద్వాల పట్టణంలోని నది అగ్రహారం సమీపం నుంచి గౌతమ్ తన బైక్‌పై గద్వాల వైపు వస్తున్నాడు. అదేక్రమంలో అధిక వేగంతో, నిర్లక్ష్యంగా బైక్ డ్రైవింగ్స్ చేస్తూ జిల్లా కేంద్రంలోని చింతలపేట కాలనీ సీసీ యూత్‌కు చెందిన భాస్కర్, నవీన్ గౌతమ్ వాహనం ముందుకు వచ్చి ఢీకొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో వారి మధ్య మాటామాటా పెరిగింది. వెంటనే సీసీ యూత్‌కు చెందిన వీరు తమ సెల్‌ఫోన్‌లోని గ్రూప్‌కాల్‌లో చేయగా కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే దాదాపు 30 మంది వచ్చి గౌతమ్‌పై దాడి చేసి గాయపర్చారు. అంతేగాక అతని మెడలో ఉన్న బంగారు గొలుసుతో పాటు చెవికి ఉన్న బంగారు రింగ్‌ను ఎత్తికెళ్లినట్లు గౌతమ్ తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వచ్చేలోపు అందరూ పారిపోగా సీసీ యూత్‌కు చెందిన భాస్కర్, నవీన్‌లను అరెస్ట్ చేసి సోమవారం వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ తెలిపారు. పారిపోయిన వారిని విచారించి కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

పాలమూరు, అక్టోబరు 7 : సామాజిక న్యాయం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆల్ ఇండియా తంజీమే -ఈ- ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫయాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడదామన్నారు. రాజ్యాంగ పౌరహక్కులకు ఉరితాళ్లను కేంద్ర ప్రభుత్వం బిగిస్తోందన్నారు. ఆదాని, అంబాని లాంటి బడాబాబులకు అప్పచెబుతున్న స్వార్థపూరిత కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు. మతోన్మాద మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత ప్రాతిపదికన ప్రజలను విభజిస్తూ మత ఘర్షణలకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించే తీరును ఆయన తప్పుపట్టారు. ఆల్ ఇండియా తంజీమే-ఈ-ఇన్సాఫ్ జాతీయ సమితి సమావేశాలకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

గద్వాల క్రైం, అక్టోబరు 7: జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీ నుంచి గద్వాల వైపు వస్తున్న రెండు ఆటోలలో ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఐదుగురిపై కేసును నమోదు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ సోమవారం తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీ నుంచి విజయ్, వీరేష్, సలీమ్, సవారి రెండు ఆటోలలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం అర్ధరాత్రి గద్వాల పట్టణానికి తరలిస్తుండగా పట్టుకొని సోమవారం కేసు నమోదు చేయడంతో పాటు రెండు ఆటోలను సీజ్‌చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

ఆత్మకూరులో 18 క్వింటాళ్లు..

ఆత్మకూరు, అక్టోబరు 7 : వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన దాసరి రాజు ఇంట్లో 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. కొంతకాలంగా దాసరి రాజు రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నాడని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా తన ఇంట్లోనే దాచి ఉంచినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయి అధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

అమరచింత, అక్టోబరు 7 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందించినట్లు పట్టణ వనపర్తి జిల్లా అమరచింత ఎస్‌ఐ సురేష్ తెలిపారు. సోమవారం కొంకనివానిపల్లి చెందిన గోవిందు, మాసన్న, అమరచింతకు చెందిన పాషా, చందు, వెంకటేష్, వడ్డె నవీన్, సింగంపేటకు మరో వ్యక్తి సెల్‌ఫోన్‌లను అందజేశారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. ఎవరి సెల్‌ఫోన్లు చోరీకి గురైనా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వచ్చే నెలలో రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభం

» రైల్వే అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



జడ్చర్ల రైల్వే అండర్ బ్రిడ్జిని రైల్వే రీజినల్ మేనేజర్, ఏజీఎంలతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, అక్టోబరు 7 : జడ్చర్ల పట్టణంలోని రైల్వే గేట్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని నవంబరు మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. రైల్వే అండర్ బ్రిడ్జిని సోమవారం రీజినల్ మేనేజర్ మూర్తి, ఏజీఎం శ్రీనివాస్‌లతో కలిసి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తయిందని వచ్చేనెల మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అండర్‌బ్రిడ్జి వద్ద నీళ్లు నిలవకుండా డ్రైనేజీ ద్వారా బయటికి పంపించే విధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల చివరిలోగా పూర్తి స్థాయి నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా చర్యలు చేపడుతామని రైల్వే అధికారులు తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైల్వే అధికారులు ఉన్నారు.

వరద బాధితుల సహాయార్థం రూ.50 వేలు అందజేత



వరద బాధిత సహాయార్థం రూ.50 వేల చెక్కును కలెక్టర్‌కు అందజేస్తున్న సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు

మహబూబ్‌నగర్(కలెక్టరేట్), అక్టోబరు 7 : వరద బాధితుల సహాయార్థం రూ.50 వేల చెక్కును కలెక్టర్ విజయేందిరబోయికి మహబూబ్‌నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు అందజేశారు. ఈ మేరకు సోమవారం వారు కలెక్టర్‌ను కలిసి చెక్కును అందజేశారు. అనంతరం ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నిరాశ్రయులైన బాధితులకు ఎంతో కొంత అందజేయాలన్న ఉద్దేశంతో మావంతు కృషిగా ఫోరం సభ్యులతో రూ.50 వేలు విరాళాలు పోగు చేసి చెక్కు రూపంలో కలెక్టర్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, సభ్యులు అక్కినేని నారాయణరావు, రాజసింహుడు, బాబు, బాలయ్య, బాలకృష్ణ, మల్లికార్జున్ తదితరులున్నారు.

డీఎస్సీలో 243 మంది ఉపాధ్యాయుల ఎంపిక

» రేపు ఎల్బీ స్టేడియంలో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు

మహబూబ్‌నగర్(కలెక్టరేట్), అక్టోబరు 7 : ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో మహబూబ్‌నగర్ జిల్లాలో 243 ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరందరికి రేపు(ఈనెల 9న) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం ఆమె కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎంపికైన ఉపాధ్యాయులను తీసుకవెళ్లేందుకు రవాణా సౌకర్యాలతో పాటు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9న సాయంత్రం నాలుగు గంటలకు నియామక పత్రాలను అందజేస్తారని, మధ్యాహ్నం రెండు గంటలకు అక్కడికి చేరుకునేలా ఆరు బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఉదయం ఎనిమిది గంటలలోగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద రిపోర్టు చేయాలని అన్నారు. వారికి భోజన సదుపాయాలు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ బస్సులో ఎంఈవో లైజన్ అధికారిగా, వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఏఎన్‌ఎం, పోలీస్, సీఆర్పీ, ఆర్‌ఐ, ఆఫీస్ సబార్డినేట్లు సహాయంగా వారి వెంట ఉంటారని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, డీఈవో రవీందర్, ఎంహెచ్‌వో డాక్టర్ పద్మ, ఆర్డీవో నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆమె ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు.

నవాబ్‌పేటలో కార్గో సేవలు ప్రారంభం



కార్గో సేవలను ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

నవాబ్‌పేట, అక్టోబరు 7 : మండల కేంద్రంలోని సాయి ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టీసీ అధికారులు సోమవారం కార్గో సేవలను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కార్గో సెల్ అధికారి రాజ్‌కుమార్, శ్రీనివాస్ అన్నారు. మండల ప్రజలకు ఆర్టీసీ సేవలు మరింత దగ్గర చేయడమే తమ లక్ష్యం అన్నారు. కార్గో సేవలకు 9440116169ను సంప్రదించాలని కోరారు.

పెండింగ్ వేతనాల కోసం ధర్నా

పాలమూరు, అక్టోబరు 7 : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు హాజరై కలెక్టర్, అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. దసరా, దీపావళి పండుగలకు వేతనాలు ఇవ్వకపోతే ఎలా చేసుకోవాలని కార్మికులు ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ దసరాలోపు వేతనాలు, సబ్బులు, నూనెలు, దుస్తులు ఇస్తామని హామీ ఇచ్చారని జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. ధర్నాలో నాయకులు వెంకటయ్య, వెంకటేష్‌గౌడ్, చంద్రయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు, నరసింహులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీలు

» యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌ముదిరాజ్



కోడూరులో మహాలక్ష్మి పథకానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు

మహబూబ్‌నగర్ రూరల్, అక్టోబరు 7 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ మహబూబ్‌నగర్ రూరల్ మండల అధ్యక్షుడు రవీందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.500కే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకానికి సంబంధించి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలందించడమే లక్ష్యం

మిడ్జిల్, అక్టోబరు 7 : పేద ప్రజలకు సహాయం చేస్తే ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని మాజీ ప్రజాప్రతినిధులు పాండు, జంగయ్య, భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండలంలోని వేముల గ్రామంలోని ఆశయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు పాస్టర్ సువార్తరాజు, బ్రదర్ ఏడి ఎబినేజర్, జయరాజు, పరంజ్యోతిలు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు.

ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

హన్వాడ, అక్టోబరు 7 : ప్రజల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అప్పుడే పార్టీ బలపడుతుందని సీపీఎం రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్ అన్నారు. సోమవారం హన్వాడలో పార్టీ మండల మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ తిండిలేక, జాగలేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే బడాబాబులకు కేంద్రం అండగా ఉంటోందని వాపోయారు. గ్రామాల్లో ప్రజల సమస్యలపై పరిష్కార ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. మొదట పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సీతారాం ఏచూరి, ఇతర నేతలకు ఆయన నివాళులు అర్పించారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించారు. రష్యా ఉక్రెయిన్‌ల యుద్ధం ఆగాలని.. యుద్ధం వద్దు శాంతి కావాలని కోరారు. పార్టీ కార్యదర్శులు రాములు, లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

భార్యను వేధించిన భర్త రిమాండ్

జడ్చర్ల, అక్టోబరు 7 : భార్యను మానసికంగా, శారీరకంగా వేధించిన భర్తను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. జడ్చర్ల మండలం చౌటగడ్డతండాకు చెందిన భాస్కర్ తన భార్య సరితను మానసికంగా, శారీరకంగా వేధించాడు. ఇటీవల భార్య సరితపై వేడి నీళ్లు పోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గతనెల 27న తన కూతురు సరితను అల్లుడు భాస్కర్ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, అంతేకాకుండా ఆమెపై హత్యాయత్నానికి సైతం పాల్పడ్డాడంటూ సరిత తల్లి కేతావత్ సారమ్మ ఫిర్యాదు చేసిందని ఎస్సై తెలిపారు. కేసులో భాస్కర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

మండల ప్రజావాణిపై అందరికీ తెలిసే విధంగా

గ్రామాల్లో టామ్‌టామ్ వేయించండి

» ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన లేఖలకు వెంటనే స్పందించాలి

» స్వీకరించిన ప్రతీ పిటీషన్‌పై రివ్యూ చేయాలి » కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్(కలెక్టరేట్), అక్టోబరు 7 : మండలంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాల్లో టామ్‌టామ్ వేయించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి కొంతమంది గ్రామీణ ప్రజలు వెళ్లకుండా నేరుగా జిల్లాకు వస్తున్నారని, ఈ విషయంపై గ్రామాల్లో టామ్‌టామ్ వేయించి మండల ప్రజావాణిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయా మండలాల ప్రత్యేకాధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశపు మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, తదితర వంటి వాటిని పునరుద్ధరించేందుకు బడ్జెట్ వచ్చిందని అందుకు సంబంధించి చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన వాటికి యూసీలు ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంబంధించి పరిపాలన అంశంపై లేదా సమస్యల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులకు పంపించిన లేఖలు, ప్రతిపాదనలపై తక్షణ చర్యలు చేపట్టి, తీసుకున్న సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయడమే కాకుండా కలెక్టర్ కార్యాలయానికి ఒక నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పంపిన లేఖలు, ప్రతిపాదనలు ఏఏ శాఖలో ఎన్ని ఉన్నాయన్నది జాబితా వినిపించారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. వరి కొనుగోళ్లపై మంగళవారం సమావేశం ఉంటుందని, సంబంధిత అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్వో కేవీవీ.రవికుమార్, జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఏ నర్సింహులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హన్వాడలో ప్రజావాణికి హాజరైన కలెక్టర్

హన్వాడ : పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి కలెక్టర్ విజయేందిర బోయి హాజరయ్యారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని, అధికారులందరూ ప్రజావాణిలో పాల్గొనాలని సూచించారు. ఫిర్యాదులపై ఆరా తీయగా ఒక్కటీ రాలేదని అధికారులు తెలిపారు. తహసీల్దార్ కిష్యానాయక్, ఎంపీడీవో యశోదమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

దేవరకద్ర/నవాబ్‌పేట, అక్టోబరు 7 : దేవరకద్ర ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. దరఖాస్తులను పైఅధికారులకు పంపించనున్నట్లు చెప్పారు. ఎంఈవో బాల్‌రాం, ఏఈ సత్తయ్య, వైద్యాధికారి శరత్‌చంద్ర, ఏవో రాజేందర్‌అగర్వాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట తహసీల్‌లో తహసీల్దార్ శ్రీనివాసులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఎంపీడీవో జయరాములు, అధికారులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో ఏడు..

మిడ్జిల్ : పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఏడు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. కొత్తూరు గ్రామానికి చెందిన చెన్నరెడ్డి తనకు రుణమాఫీ కాలేదని, మిడ్జిల్ గ్రామానికి చెందిన కోట్ల పర్వతాలు ఇళ్లపై నుంచి వెళ్లిన విద్యుత్ తీగలను తొలగించాలని, వెలుగొమ్ముల గ్రామానికి చెందిన బొల్లెపోగు కమలమ్మ తన భూమి ఇతరులు పట్టా చేసుకున్నారని తమకు న్యాయం చేయాలని, మిడ్జిల్ గ్రామానికి చెందిన పల్లె తిరుపతి కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేయాలని, మిడ్జిల్ గ్రామానికి చెందిన బరిగెల బుచ్చయ్య సర్వేనెంబరు 23లో ప్లాటు అక్రమణ గురించి, మిడ్జిల్ గ్రామానికి చెందిన బరిగెల సురేష్‌కుమార్ రేషన్ దుకాణాన్ని ఎస్సీ కాలనీకి మార్చాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించారు. ఎంపీవో జగదీష్‌కుమార్, డీటీలతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మా భూములను అక్రమంగా పట్టా చేసుకున్నాడు..

వర్థ తిమ్మన్న, వర్థ వెంకన్న, వర్థ చెన్నయ్యలు అన్నదమ్ముళ్లు. గ్రామంలోని సర్వే నెంబర్ 157, 183, 199, 200లలో 19.24 ఎకరాల భూమి వర్థ తిమ్మన్న పేరున ఉంది. తాతలు, ముత్తాతల కాలం నుంచి అట్టి భూమిని భాగపరిష్కారాలు చేసుకొని ఎవరి పొజీషన్‌లో వారు సాగు చేసుకుంటున్నాం, 1981 నుంచి మాపేర్లు పహాణీలో ఎక్కించబడి ఉన్నాయి. అయితే వర్థ తిమ్మన్న కుమారుడు వర్థ బాలయ్య మొత్తం సాగు భూమిని అక్రమంగా తన పేరున పట్టా చేయించుకున్నాడని కోయిల్‌కొండ మండలం దమాయపల్లికి చెందిన రైతులు 200 మంది(50 కుటుంబాలు) ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అక్రమంగా పట్టా చేయించుకున్న వర్థ బాలయ్యపై చర్యలు తీసుకొని పెద్దల సమక్షంలో చేసుకున్న భాగ పరిష్కారం ప్రకారం మా పేరున మార్చి కొత్త పాసుబుక్కులు ఇప్పించాలని వారు కలెక్టర్‌ను కోరారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన దమాయపల్లి గ్రామ రైతులు

వెంచర్లలో పది శాతం భూమిని గుర్తించాలి..

రాజాపూర్ : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎనిమిది ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో మచ్చేందర్, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో పార్కుల కోసం కేటాయించిన పది శాతం భూమిని గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సహకరించాలని, అదేవిధంగా సోమవారం జరిగే సంతలో క్రయ విక్రయదారుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, ఇతరత్రా రెవెన్యూకు సంబంధించి ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వివరించారు.

అమ్మవారి ఆశీస్సులు

అందరిపై ఉండాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్, అక్టోబరు 7 : దుర్గామాత ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని మహబూబ్‌నగర్ మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని 21వ వార్డులో ఉన్న శేషాద్రినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొంచుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జాజిమొగ్గ నరసింహులు, మోతిలాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ బస్టాండ్ సమీపంలోని ఎల్లమ్మ గుడిలో అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి దేవిగా అలంకరించారు. పూజారులు అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. శ్రీనివాస కాలనీలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు సమీపకాలనీ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

శాకాంబరీదేవిగా వెండిపోచమ్మ

పాలమూరు : పట్టణంలోని వెండిపోచమ్మ దేవాలయంలో అమ్మవారు శాకాంబరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎనిమిదో తేదీన మంగళగౌరి దేవి, తొమ్మిదిన సరస్వతిదేవి, 10న వనదుర్గ, 11న మహిషాశురమర్ధిని, 12వ తేదీన రాజరాజేశ్వరిదేవి అవతారం ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రావణ్‌కుమార్, జి.మల్లేష్, బి.వేదవ్రత్, కె.ఎల్లప్ప, కొత్త సత్యం, కె.బాలస్వామి, బి.ఆనంద్‌కుమార్‌లు వివరించారు. ప్రతీరోజు సాయంత్రం వేళ పూజకు కూర్చునే దంపతులను ప్రత్యేకంగా మేళతాళాల నడుమ ఆహ్వానించి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.



మహబూబ్‌నగర్‌లోని ఎల్లమ్మ గుడిలో అన్నపూర్ణేశ్వరిదేవిగా అమ్మవారు



జడ్చర్ల : గాయత్రీదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



సంకలమద్దిలో లలితాత్రిపుర సుందరిదేవిగా అమ్మవారి అలంకరణ

స్కందమాతగా దర్శనం..

దేవరకద్ర : మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో సోమవారం ఐదవ రోజు స్కందమాతదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వాసవీ ఆలయంలో అమ్మవారికి ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపాల వద్ద మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆటలు ఆడారు.

గాయత్రీదేవిగా..

జడ్చర్ల, అక్టోబరు 7: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దుర్గమ్మ అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. అదేవిధంగా విద్యానగర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పార్వతిదేవి శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, శ్రీనాథ్, విశ్వనాథ్‌లు పాల్గొన్నారు. సకలదేవతల ఆలయంలో శ్రీచాముండేశ్వరీదేవిగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు.

సంకలమద్దిలో...

మూసాపేట : మండల కేంద్రంతో పాటు జానంపేట, పొల్కంపల్లి, సంకలమద్ది, వేముల, నిజాలాపూర్, కొమిరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం దుర్గామాత అమ్మవారిని వివిధ రూపాల్లో అలకరించారు. మహిళలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ ఆటలు, బొడ్డెమ్మలు వేశారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

» ఇబ్రహీంబాద్ హేమ సముద్రం చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే, కలెక్టర్



హేమసముద్రం చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

హన్వాడ, అక్టోబరు 7 : మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇబ్రహీంబాద్ హేమ సముద్రం చెరువులో ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేందిర బోయి వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ హేమ సముద్రం చెరువును అభివృద్ధి చేస్తానని అన్నారు. నీటి నిల్వల కోసం వైశాల్యం పెంచే విధంగా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ చెరువులో 99 వేల చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఆ తర్వాత అన్ని గ్రామాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిషరీస్ ఏడీ రాధారోహిణి, సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, తహసీల్దార్ కిష్యానాయక్, ఎంపీడీవో యశోదమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భగీరథకాలనీలో సమస్యలకు శాశ్వత పరిష్కారం

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ పట్టణంలోని భగీరథ కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఐదారునెలల్లో పూర్తి స్థాయిలో సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోమవారం ఆయన పట్టణంలోని 22వ వార్డులోని భగీరథకాలనీలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి అక్కడి సమస్యలను పరిశీలించారు. 25 ఏళ్ల క్రితం కాలనీ లేఅవుట్ చేయడం జరిగిందని, ఆ తరువాత కాలనీ విస్తరించడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని, కాలనీలో పార్క్‌కోసం ఎన్నో ఏళ్లుగా స్థల సేకరణ చేసినా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక, పార్క్ లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, ప్రధాన రహదారి మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్లను షిఫ్ట్ చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో పార్కు నిర్మాణం చేపడతామని, ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షిఫ్ట్ చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ రశ్మితప్రశాంత్, నాయకులు ఉన్నారు.

చిన్నదర్పల్లిలో గోశాల షెడ్ ప్రారంభం

మహబూబ్‌నగర్ పట్టణంలోని 15వ వార్డు చిన్నదర్పల్లిలో స్వయంభువుగా వెలసిన శ్రీలక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీలక్ష్మీ గోశాల షెడ్, సీసీ రోడ్డును సోమవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

సంస్కృతిని కాపాడుకోవాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్ : మన పూర్వీకులు అందించిన సంస్కృతీ, సంప్రదాయాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వన్‌టౌన్ సమీపంలో రామయ్యబౌలి వద్ద సూర్యవంశం అరెకటిక సమాజ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల పెన్షన్ వెంటనే వచ్చేలా చూడాలి

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబరు 7 : పదవీ విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే అరకొర పెన్షన్ వెంటనే వచ్చేలా చూడాలని ఉద్యోగులు సోమవారం కలెక్టర్ విజయేందిర బోయికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.బాలస్వామి, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జి.వెంకటేశ్ తదితరులున్నారు.

శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం చేయాలి

పాలమూరు, అక్టోబరు 7 : జిల్లా కేంద్రంలోని బండమీది పల్లి వద్దనున్న మల్లికార్జున్ వైన్స్ దగ్గర జరిగిన గొడవలో హత్యకు గురైన శ్రీకాంత్‌యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబం సోమవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. వారికి బీసీ సమాజ్ జిల్లా కమిటీ బాసటగా నిలుస్తుందని జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హత్య జరిగి ఐదు నెలలు అవుతున్నా నేటికీ చార్జిషీట్ దాఖలు చేయకుండా అసలు నిందితులను కాపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ న్యాయం జరగకపోతే రాష్ట్ర బీసీ కమిషన్‌లో, హ్యూమన్ రైట్స్‌లో ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సారంగి లక్ష్మీకాంత్, సవారి సత్యం, ఆంజనేయులు, వేణుయాదవ్ పాల్గొన్నారు.

ధన్వంతరి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

పాలమూరు, అక్టోబరు 7 : ఆయుర్వేదానికి మూల పురుషుడు శ్రీభగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నాయీ బ్రాహ్మణ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సనాతన బాలరాజు ఎమ్మెల్యేను కోరారు. సోమవారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

అడ్డాకుల, అక్టోబరు 7 : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుడి తండ్రితో పాటు, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడి తల్లి ఇటీవల మృతి చెందడంతో వారివారి కుటుంబాలను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు.

సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

» వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మునిసిపల్ చైర్మన్ సతీమణులు

» ఆడిపాడిన మహిళలు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, అక్టోబరు 7 : సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల మైదానంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయనతో పాటు, సతీమణి లక్ష్మీప్రసన్నారెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్‌తో పాటు, సతీమణి ప్రసన్నాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి, మునిసిపల్ చైర్‌పర్సన్ సతీమణి, ఇతర మహిళలు ఆడిపాడారు. చైర్మన్ ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించుకుంటున్నారంటే మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. బతుకమ్మ పండుగలు ఒక వేడుకలే కాకుండా అనాదిగా వస్తున్న ఆచారమని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్వహించిన ఈ వేడుకలకు పట్టణంలోని అన్ని వార్డుల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బతుకమ్మ పాటలకు మహిళలందరూ ఆడిపాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి లక్ష్మీప్రసన్నారెడ్డి, మునిసిపల్ చైర్మన్ సతీమణి ప్రసన్నాగౌడ్, మహిళలు